# ఒకే పంట

## చిమ్మచీకటి రాత్రి.

ఆ చీకట్లో అతను మురిక్కాలవ వంతెన దగ్గరే గంటల తరబడి దాగి ఉన్నాడు. మురికి నీటిలో అతని ధోవతి తడుస్తోంది. చెప్పులు తీసి తాడుతో నడుంకి కట్టుకున్నాడు. పాదాలంతా మురికి మట్టిమయం. దగ్గర్లోని గోధుమపంటనుంచి వస్తున్న గోధుమ వాసన అతన్ని కట్టిపడేస్తోంది. ఆ పంటలే అతన్ని పెంచాయి. అతను, అతని తోటివారూ పంటలు వేశారు. వ్యవసాయం చేశారు. ''ఈ పంటలు వేసింది మేము. నీరు పెట్టింది మేము. రక్తం ధారపోశాం. కానీ వాటిని ఠాకూర్ ఒక్కడే వేయించుకు తింటున్నాడు. మేమెలా భరిస్తాం.'' అతని మాటలు తోటి రైతుల్ని ఎంతగా ఆవేశపర్చాయో బాగా గుర్తు. నగరంలో కార్మిక నాయకునిగా అతనెలా మాట్లాడిందీ బాగాగుర్తు.

నగరంలో ఆ కార్మిక నాయకునికి అతన్ని వాళ్లన్నయ్యే పరిచయం చేశాడు. ''నువ్వొక్కడివీ ఏమీ సాధించలేవు. ఇతరులను నీ దారంట తేలేక పోతే జమీందారు గోధుమ కంకి కాల్చుకుతిన్నట్లు నిన్ను తినేస్తాడు. అంచేత రైతులందర్నీ కూడగట్టుకో అప్పుడే నీ భూమిని దక్కించుకో గలుగుతావు. అసలు జమీందారీ విధానం పోయి చాలా కాలమైంది'' హితబోధ చేశాడు. ''కానీ ఈ విషయాలన్నీ వాళ్లకు ఎలా వివరించాలి, నువ్వైతే చట్టం గురించి వాళ్లకు వివరించ గలుగుతావు. నా అవసరం ఉందనిపిస్తే తెలియజేయి. నా పర్యటనలో మీ వూరు వైపుగానే వెళ్తోంటాను. అతని అన్నకూడా సహాయంగా ఉంటానన్నాడు. అతని తండ్రిగనుక భూమిని కౌలుకి ఇవ్వకుండా ఉంటే ఇలా నగరంలో మిల్లులో పనిచేయాల్సి వచ్చేది కాదన్నాడు. '' ఆ భూమిని సాధించనీ,మళ్లీ మన పల్లెకే తిరిగి వచ్చేస్తాను''అన్న హామీ ఇచ్చాడు. అదే ఉత్సాహం , అదే ఊపుతో అతను పల్లెకు తిరిగి వచ్చాడు. అందరితో మాట్లాడ్డం, చర్చించడం మొదలుపెట్టాడు. ఒక యూనియన్ ఒక పార్టీ అవసరమని, అందరికీ నచ్చజెప్పాడు. అతని సంభాషణ ఊళ్లో ఎందర్నో దగ్గరికి చేర్చింది. ఎంతో ఉత్సాహంతో విన్నారు. కానీ అదంతా అతని ఎదుటనే ..ఒక్కసారి అతను వెనుదిరిగి వెళ్లగానే అంతా మళ్లీ భయాందోళనల్లో పడి పిరికితనంతో పనుల్లోకి వెళ్లేవారు. ఒకటి రెండు సార్లైతే తోటి రైతుల ముందే తన్నారు. ఒకసారి ఏకంగా చెట్టుకి తలకిందులుగా వేలాడగట్టి చింతబరికెతో వీపు చిట్లగొట్టారు. అతన్ని అసలా మార్గాన్నే వదిలేయమని భార్యాపిల్లలు ప్రాధేయపడ్డారు. కానీ అతను స్థిర చిత్తంతో తన పంథాలోనే కొనసాగాడు. అతని కార్యక్రమాలు, ఆ ఒక్కగ్రామానికే పరిమితం కాలేదు. చుట్టుపక్కల గ్రామాల్లో రైతాంగాన్ని ఆలోచింప చేశాయి. అతను ఎక్కడ సభ పెట్టినా తండోప తండాలుగా జనం రావడం మొదలైంది. కానీ వెనుతిరగ్గానే అంతా పిరికి వాళ్లలా మళ్లీ అదే పనుల్లోకి వెళ్లేవారు. చొక్కాజేబులో ఒక



హిందీ దిన పత్రికను మడత పెట్టుకోవడం అతనికి ఒక ప్రత్యేకతడ గా మారింది. తమ పోరాటంలో తాము ఒంటరికాదని రైతాంగానికి ప్రబోధించేవాడు. ''మన హక్కుల కోసం, ఒక రాజకీయ పార్టీకూడా ఉద్యమిస్తోంది భయపడకండి''

మురికి కాలవ దగ్గర వాసన భరించలేక అతను అపుడపుడూ కొద్దిగా రోడ్డుమీదకు వచ్చి పైరగాలిని గుండెల నిండా పీల్చుకుంటున్నాడు.

పట్టణం వెళ్లగానే ముందు పాండేజీని కలవాలని అనుకున్నాడు. పట్టణంలో తన అన్న అడ్రస్‌తో పాండేజీకి ఉత్తరం కూడా రాశాడు. కొన్ని నెలలతర్వాత అతని అన్న దగ్గర్నుండి సమాధానం వచ్చింది. పాండేజీ ఊళ్లో లేడని రాగానే అతనికి ఉత్తరం అందజేస్తానని. పాండేజీ తన పర్యటనలో తన గ్రామానికి వస్తారని భావించాడు. అదే అతని ఉత్సాహాన్ని రెండింతలు చేసింది. గ్రామంలో అందరికీ చెప్పాడు. '' అందరూ సిద్ధంకండి. పాండేజీ రాగానే కూడలి దగ్గర సమావేశం జరుగుతుంది. అపుడు చూస్తారు ఠాకూర్ హర్నామ్ సింగ్ గతి ఏమౌతుందో! పాండేజీ పోరాటాన్నే కాదు. న్యాయ సంబంధ విషయాల్నీ చర్చిస్తారు. అయితే ఆ సమావేశానికి పనివాళ్లు వాళ్లంతట వాళ్లుగా వెళ్లడానికి నిశ్చయించుకొనక పోయినా ఆ విషయాన్ని చర్చించుకోవడంలో తప్పులేదని మాత్రం నమ్మారు. అదీ చాలా రహస్యంగా మాట్లాడుకున్నారు.

పాండేజీ చాలా ఆలస్యంగా వస్తారని తెలిసింది. ఈ వార్త ఠాకూర్‌కి ఎవరు చేరవేశారో భగవంతుడికే తెలియాలి. ఫలితం ఏమంటే అతన్ని పొలాల్లోనే పట్టుకుని ఠాకూర్ ఎదుటే నిలబెట్టారు. నాయకుడి పేరు చెప్పగానే ఠాకూర్‌కి వళ్లు మండింది. అంతే వెర్రికోపంతో చెప్పుతీసి మొహం పగలగొట్టాడు.

''కమ్యూనిస్టు సాలా! వెళ్లి నోరెత్తకుండా పొలం పనిచేయి. లేకపోతే నీ ఇల్లూ భూమీ నీకు దక్కదు జాగ్రత్త!'' ఈ హెచ్చరికలు అతన్ని తన పంథానుండి తప్పించలేదు.

**మూలం - గుల్జార్**
**తెలుగు అనువాదం -**
**టి. లలితాప్రసాద్**

